క్లుప్తంగా

ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

పెదకూరపాడు: ప్రతిభకు పేదరికం అడ్డుకాదని గోగులపాటి మధుమిత నిరూపించారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు దంపతులు అన్నారు. శనివారం గుంటూరులోని తన కార్యాలయంలో పెదకూరపాడుకు చెందిన గోగులపాటి మధుమితను సత్కరించారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో బైపీసీ విభాగంలో నియోజకవర్గ, జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు (934) లను మధుమిత సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని పెదకూరపాడులోని శ్రీకాకతీయ డిగ్రీ కాలేజీలో విద్యాను అభ్యసించి ఇంటర్‌లో మంచి ఫలితాలు సాధించిందన్నారు. క్రమ శిక్షణ, పట్టుదల, ప్రతిభ ఉంటే విద్యాలో సాధించలేనిది లేదని మధుమిత నిరూపించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్‌లు ఉన్నారు.

నర్సరీ యజమానులు ప్రభుత్వ అనుమతులు పొందాలి



రాజుపాలెం: నర్సరీలు ఏర్పాటు చేసుకున్న యజమానులు ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని ఉద్యాన అధికారి డి.నవీన్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని గతంలో ఏర్పాటు చేసిన నర్సరీలను, కొత్తగా ఏర్పాటు చేసిన నర్సరీలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీ యజమానులతో మాట్లాడుతూ పాత నర్సరీలకు లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన నర్సరీలు ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అనుమతులు లేని నర్సరీలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నర్సరీ యజమాని రిజిస్టర్లను నిర్వహించాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన మిరప నారు అందించాలని తెలిపారు. ఆయన వెంకట నర్సరీ యజమానులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



అందుకూరు(క్రోసూరు): పాఠశాల ముగింపు సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్స్ ప్రదర్శనను అభినందిస్తూ గ్రామ సర్పంచ్ భర్త జంగా నారాయణ నగదు బహుమతులు అందజేశారు. శనివారం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో పాఠశాల ముగింపు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలు డ్యాన్స్‌లో చూపించిన ప్రతిభకు మెచ్చుకుని గ్రామసర్పంచ్ జంగా సౌభాగ్యలక్ష్మీ భర్త నారాయణ నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎ. కృష్ణంరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, తిరుమలరెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మీ, సాయిబాబు, వెంకట్రావు, సత్యనారాయణ, హేమలత, ఎండీఎం సుమతి ,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వడ్డెంగుంటలో ఫ్యామిలీ ఫిజీషియన్

బొల్లాపల్లి: మండలంలోని వడ్డెంగుంట గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యాధికారి జి.వీరనరేష్ వైద్యసేవలు అందించారు. గ్రామంలో 95 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేసినట్లు వైద్యాధికారి తెలిపారు. వీరిలో కొందరు దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. వైద్యసిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

4న పోట్లూరులో క్రికెట్ టోర్నమెంట్

శావల్యాపురం: మండలంలోని పోట్లూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంటు పోటీలు వచ్చే నెల 4వ తేదీన ప్రారంభిచనున్నట్లు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. మొదట బహుమతి రూ.15,116, రెండవ బహుమతి రూ.10,116, మూడో బహుమతి రూ.7,116, నాల్గవ బహుమతి రూ. 5,116లు. మ్యాన్ ఆఫ్‌ది సిరిస్ షీల్డ్, రూ. 3,116 అందజేస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు రూ.299లు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 8466095531, 6303601620 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పట్టణ సమగ్రాభివృద్దే లక్ష్యంగా పరిపాలన

- చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ
- రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు



చెర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు

సత్తెనపల్లి: పట్టణ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పుర పరిపాలన సాగుతుందని 24వ వార్డు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ చర్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సహకారంతో మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయన్నారు. ప్రతి నెల నిర్వహించే కౌన్సిల్ సమావేశాల్లో అజెండాలో ప్రాధాన్యత క్రమంగా పనులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు ప్రకటించగా కౌన్సిలర్లంతా అంగీకారం తెలిపారు. ముందుగా 6వ వార్డు కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు ఇవ్వక పోవడంతో అర్హులైన వారు ఆ పథకానికి దరఖాస్తు చేసుకోలేక పోతున్నార న్నారు. ఆ ధృవీకరణ పత్రాల జారీకి జీఓ లేదని రెవెన్యూ అధికారులు చెబుతున్నా రని, పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు కూడా లేకపోవడంతో అర్హులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడుతూ అర్హుల జాబితాలు అందిస్తే ఉన్నతాధికారులతో చర్చించి పథకం వర్తింపచేసేలా చర్యలు చేపడతామన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ సదనం సత్యవాణి మాట్లాడుతూ పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహనాలు రోడ్డుపై నిలుపుతున్నారని, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. ట్రాఫిక్ నిలిచిపోయి అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ వెంటనే నోటీస్ ఇచ్చి పార్కింగ్ ప్రదేశంలో ఏర్పాటు చేసుకునేలా సూచిస్తామన్నారు. 4వ వార్డ్ కౌన్సిలర్ కటకం రామకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ బల్బులు, తదితర సామాగ్రి నాణ్యమైన కంపెనీ చెందినవి ఏర్పాటు చేయాలన్నారు. అక్రమ లేఔట్లపై దృష్టి పెట్టాలని, సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్ రోడ్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఎదుట వాహనాలు నిలిపి ఉంచడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఆయా అంశాలపై కమిషనర్ షమ్మి మాట్లాడుతూ సచివాల యాల ద్వారా సేవలు అందించటంలోగాని, సపర్వేలల్లో గాని సత్తెనపల్లి ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉంటున్నాయన్నారు. సేవలు అందించటంలో ఎక్కడైనా ఇబ్బంది కర పరిస్థితులు ఉంటే తెలియజేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు షేక్ నాగుర్‌మీరాన్, రమావత్ కోటేశ్వరరావు నాయక్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ



ముప్పాళ్ళ: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పల్నాడు జిల్లా డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ జి.చంద్రశేఖర్ శనివారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బందితోను సమావేశమయ్యారు. కాన్పులు పీహెచ్‌సీలోనే జరగాలని సూచించారు. ఫ్యామిలీడాక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవలే ఆసుపత్రిలో పూర్తయిన ఎన్‌క్యూఏఎస్ కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వసతులను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఆయనతో పాటుగా డీఎమ్‌హెచ్‌ఓ కార్యాలయ సూపరింటెండెంట్ అమృత, వైద్యులు పీ.రమాదేవి, జయకృష్ణప్రవీణ లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



గ్రామంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావ

అచ్చంపేట: ప్రతి గడపకు వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కస్తలలో శనివారం రాత్రి ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించారు. అమలవుతున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా..లేదా అని గ్రామస్తుల నుంచి తెలుసుకున్నారు. సంక్షేమ కరపత్రాలను అందజేశారు. ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణ పరిష్కారం కోసం అధికారులతో చర్చించారు. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు జలజీవన్‌మిషన్ ద్వారా గ్రామంలో ఇంటింటికి కుళాయిలిచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యపడతాయని, కల్లబొలి మాటలు చెప్పేవారిని నమ్మొద్దన్నారు.

కస్తలలో రూ.9 కోట్ల సంక్షేమ పథకాలు అమలు

గడచిన నాలుగేళ్లలో కస్తలలో రూ.9 కోట్ల సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో వేసినట్లు ఎమ్మెల్యే శంకరరావు తెలిపారు. ఆసరా ద్వారా 600 మందికి రూ.63 లక్షలు, అమ్మఒడి ద్వారా 411 మంది తల్లులకు రూ.61 లక్షలు, రైతు భరోసా ద్వారా 477మంది రైతులకు రూ.1.36కోట్లు, చేయూత ద్వారా రూ.74లక్షలు అందజేసినట్లు చెప్పారు. ఇవి కాక 346 మంది అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలకు ప్రతి నెల 1వ తేదీన తలుకొట్టి రూ.3కోట్లకు పైగా పెన్షన్లు అందచేస్తున్నామని చెప్పారు. గ్రామంలో సచివాలయం నిర్మించామని, పాఠశాలను ఆధునికరించామని, కాలనీలలో సిసిరోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మించామని చెప్పారు. గతంలో ఇంత అభివృద్ధి జరిగిందోలేదో తెలుసుకుని, జరిగిందనుకుంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, కస్తల గ్రామ సర్పంచ్ షేక్ మాబూసుభాని, ఎంపీటీసీ గుడేటి మరియరాణి, గ్రామ పార్టీ కన్వీనర్ చెన్నమల్లు రవి, పార్టీ నాయకులు షేక్ జాన్‌పీరా, యోహాను, నవాహు, వెంకటరెడ్డి, సలోమాన్, సొసైటి చైర్మన్ రామిశెట్టి రంగయ్య, అచ్చంపేట సర్పంచ్ వీర బాబు, ఉప సర్పంచ్ జాని, వ్యవసాయ యూనివర్శిటి మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, వైఎస్ ఎంపీపీ గంగసాని బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు రెండోరోజు గడపగడపకు

కస్తలలో ఆదివారం రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య తెలిపారు.

వికలాంగులకు ట్రైమోటార్ సైకిళ్లు పంపిణీ



వికలాంగులకు ట్రైమోటార్ సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: వికలాంగులకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, పెదకూరపాడు శాసనభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం వికలాంగులకు ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిన ట్రైమోటారు సైకిళ్లు పంపిణీ చేశారు. క్రోసూరు మండలంలో -5, అచ్చంపేట మండలంలో-2, బెల్లంకొండ , పెదకూరపాడు మండలాలకు ఒక్కొక్కటి చొప్పున మొత్తం తొమ్మిది పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు అన్ని రంగాల్లో ఎదగాలన్నదే తమ లక్ష్యమన్నారు. అందుకే సంక్షేమ పథకాల్లో వారికే పెద్దపీట వేశామన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ట్రై మోటార్ సైకిళ్లు అందుకున్న లబ్దిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో క్రోసూరు ఎంపీపీ పి.కోటయ్య, బెల్లంకొండ ఎంపీపీ పద్మావెంకటేశ్వరెడ్డి, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, గార్లపాటిదాసు, జెడ్పీటీసీ షేక్ జమీలా, గల్లాగురుపాదం, డాక్టర్ షరీఫ్, తోకల వెంకట్రావు, సయ్యద్ అబ్దుల్‌రహీం, వెలది అప్పారావు, షేక్ ముస్తఫా, నాగవరం దేవదానం, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగానే పోటీపడాలి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



క్రీడాకారులకు క్రికెట్ జర్సీలను అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: ప్రతి క్రీడా జట్టు విజయం సాధించాలనే తపనతో స్నేహపూర్వకంగా పోటీ పడాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. మండలంలోని తాళ్లచెరువులో శనివారం ఆయన టిపిఎల్ (తాళ్లచెరువు ప్రిమియర్ లీగ్) నియోజకస్థాయి క్రికెట్ టోర్నమెంటుని ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారికి క్రికెట్ జర్సీలను అందజేశారు. క్రీడల వల్ల దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసం, ఏకాగ్రత కల్గుతాయన్నారు. ప్రతిభతో ఒకరిని మించి ఒకరు పోటీ పడడం క్రీడల్లో ఒక భాగమేన్నారు. అయితే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కఠోర శిక్షణ పొందాలన్నారు. భారత క్రికెట్ దిగ్గజాలు సచిన్‌టెండూల్కర్, ఎంఎస్ ధోని, కోహ్లి, రోహిత్‌శర్మ వంటివారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్, చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సర్పంచ్ కిక్కురు ఆర్దారెడ్డి, ఎంపీటీసీ గోపు అంతోనిరెడ్డి, బాలశౌర్రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పలు గ్రామాల నుంచి వచ్చిన క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు సంపూర్ణ ప్రజామోదం

ఎమ్మెల్యే నంబురు శంకరరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: నియోజకవర్గంలో ఈనెల 7 నుంచి 20వ తేదీవరకు నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు వచ్చిందని, సంక్షేమ లబ్ధిని పొందిన టీడీపీ, జనసేన పార్టీవారిసైతం తమ ఇంటికి స్టిక్కర్లు వేయించుకున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.45 కుటుంబాలను సందర్శించగా 1.10 కోట్ల మంది జగన్‌పాలనకు మద్దతు పలికినట్లు చెప్పారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 94916 నివాసాలు ఉండగా గృహసారధులు, సచివాలయ కార్యదర్శులు, గ్రామ వలంటీర్లు కలిసి 82410 నివాసాలను సందర్శించగా, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలను మద్దతు పలుకుతూ 60917మంది మిస్డ్‌కాల్స్ ఇచ్చారన్నారు. అంటే 64 శాతం ప్రజలు జగనన్న పాలనకు ఆమోదం పలికారన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి వస్తున్న ఆదరణచూపి ప్రతిపక్ష టీడీపీకి మతిపోయి అయోమయంలో పడ్డారన్నారు. ఇదేంఖర్మ అంటూ గ్రామ గ్రామాన తిరిగే టీడీపీ నాయకులను చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. ఇచ్చిన హామీలన్నింటి నెరవేర్చాం కనుకనే ఇంటింటికి , గడప గడపకు నిర్భంగా తిరగగలుగుతున్నామన్నారు. పెదకూరపాడు, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి, బెల్లంకొండ మండలాల సచివాలయ కన్వీనర్లు మాగులూరి అనిల్, సయ్యద్ అబ్దుల్ రహీం, రామకృష్ణారెడ్డి, భవిరిశెట్టి హనుమంతరావు, వెంకటరెడ్డిల నుంచి ప్రజామద్దతు పుస్తకాలను స్వీకరించి వారిని దుశ్శాలువాలతో సత్కరించారు. అయిదు మండలాల గృహసారథులను, వలంటీర్లను అభినందించారు. మద్దతు తెల్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అచ్చంపేట, పెదకూరపాడు మండల జెడ్పీటీసీలు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, కంకణాల స్వర్ణశివాజీ, అచ్చంపేట, పెదకూరపాడు ఎంపీపీలు భూక్యా రజనీకృష్ణానాయక్, బెల్లంకొండ మీరయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పల్నాడు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి నందూరు కరుణ్‌కుమార్, అచ్చంపేట మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, సర్పంచ్ కంభాల వీరబాబు, యార్డు డెరెక్టర్ మేకల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నెల్లూరి చంద్రబాబు, తుమ్మా చిన్నపరెడ్డి, అంబటి నారాయణ, గంగసాని బాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, మాజి సర్పంచ్ టీవీఎస్ మల్లిఖార్జునరావు, రామిశెట్టి చినయల్ల మందయ్య పాల్గొన్నారు.

కూలింగ్‌వాటర్ చలివేంద్రం



నకరికల్లు: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూలింగ్ మినరల్‌వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ కార్యదర్శి కొమ్మవరపు అప్పారావు అన్నారు. మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో సర్పంచ్ అరవా ఆదిలక్ష్మి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కూలింగ్ మినరల్‌వాటర్ చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేయగా వైఎస్సార్‌సీపి నాయకులు మేడికొండ రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదారి వెంట చలివేంద్రం ఏర్పాటు చేయడం స్థానికులతో పాటు రెండుమూడు గ్రామాల ప్రజల దాహార్తి తీర్చుతుందని అన్నారు.

నేడు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు

వినుకొండ(నూజెండ్ల): శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించనున్నారు. వినుకొండ బ్రహ్మంగారి దేవస్థానం, నూజెండ్ల మండలంలోని జంగాలపల్లి, నూజెండ్ల, పమిడిపాడు, తెల్లబాడు, అప్పాపురం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఆరాధన ఉత్సవాలు నిర్వహించేందుకు భక్తులు సన్నాహాలు చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడు వావిలాల 20వ వర్ధంతి



వావిలాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులు

సత్తెనపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మ భూషణ్, మాజీ శాసనసభ్యుడు వావిలాల గోపాల కృష్ణయ్య 20వ వర్ధంతి బ్రాహ్మణ ఐక్యవేదిక సత్తెనపల్లి డివిజన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వావిలాల స్మృతి వనంలో నిర్వహించారు. వావిలాల గోపాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షుడు పెద్దింటి ఫణికృష్ణ మాట్లాడుతూ వావిలాల పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో సహాయ సహకారాలు అందించి వారి తోడ్పాటుకు సహకరించారని ఈ సందర్భంగా కొనియాడారు. దేశం కోసం తను చేసిన గొప్ప పనులను ఈ సందర్భంగా ఉటంకించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కొడవటి కంటి నాగ పార్వతయ్య శర్మ, విఖనస మండలి అధ్యక్షుడు వేదాంత వెంకట రామకృష్ణమా చార్యులు, కొండ కావూరి మార్కండేశ్వర శర్మ, ధన్వంతరి తేజ, పాల్గొన్నారు.

చెరుకుంపాలెంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ

అచ్చంపేట: మండలంలోని చెరుకుంపాలెంలో పరి ఫౌండేషన్ అమెరికావారి సౌజన్యంతో, స్నేహహస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 15వరకు ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు చెరుకుంపాలెం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తుమ్మా శౌర్రెడ్డి తెలిపారు. శిబిరాన్ని అచ్చంపేట తహసీల్దారు ప్రారంభిస్తారని చెప్పారు. కొత్తపల్లి, చెరుకుంపాలెం, చింతపల్లి గ్రామాలకు చెందిన మహిళలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

ఘనంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేసి ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి అంబటి, మాజీ మంత్రి డొక్కా

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా అభివృద్ధికి కంకణబద్ధుడు అయిన నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు పట్టణంలోని వైఎస్‌ఆర్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైఎస్‌ఆర్ సీపీ అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్, పల్నాడు జిల్లా వైఎస్‌ఆర్ సీపీ వైద్య విభాగం కన్వీనర్ గజ్జల నాగభూషణ్ రెడ్డిలు కేక్ కట్ చేసి ఎంపీ లావుకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివ రావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, రాష్ట్ర రైతు సలహా కమిటీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి,వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, జొన్నలగడ్డ ఆనంద్, కోడి రెక్క దేవదాసు, యునస్, రమణయ్య తదితరులు ఉన్నారు.

వృద్ధులకు అన్నసంతర్పణ, దుప్పట్లు పంపిణీ....

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీలావు శ్రీకృష్ణదేవరాయలు పుట్టినరోజు సందర్భంగా బుర్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని మొల్లమాంబ వృద్ధా శ్రమంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసి, అనంతరం వృద్ధులకు అన్న సంతర్పణ చేశారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ పల్నాడు జిల్లా వైద్యుల విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణం రెడ్డి, ఒంటిపులి అరుణ్ , గుంజి విజయ్, వెలాద్రి, బుర్రా సాంబశివ రావు, శివ శంకర్, నాయకులు, తదితరులు ఉన్నారు.


భక్తి రంజకంగా జిల్లా తాళం భజనపోటీలు



జ్ఞాపికను అందిస్తున్న నిర్వాహకులు

సత్తెనపల్లి: బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా పట్టణంలోని శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో నిర్వహిస్తున్న జిల్లా తాళం భజన పోటీలు రెండవరోజు శనివారం భక్తి రంజకంగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి పది సమాజములు పోటీల్లో పాల్గొన్నాయి. ఆదివారం బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా ఆశ్రమంలో లక్ష మల్లెలార్చన, పల్లకీసేవ, అన్నసంతర్పణ కార్యక్రమాలను లలితాంబమాతాజి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బాధ్యులు తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప రామచంద్రస్వామి, చల్లా కృష్ణారెడ్డి, చింతాడ గిరినాథ్ శర్మ, సూర్యప్రకాష్,కిల్లంపల్లి ఉమాదేవి, కమలాదేవి పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం



జాస్తి మహాదేవికి నిత్యావసరాలు అందజేస్తున్న సాయిఘోష్య, సాయిప్రసన్న

సత్తెనపల్లి: రోటరీ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు కుమార్తె, కుమారుడు సాయి ఘోష్య, సాయి ప్రసేన ల పుట్టినరోజు సందర్భంగా 23వ వార్డులోని 9వ సచివాలయం పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న జాస్తి మహాదేవి కుటుంబానికి చీర, దుప్పటి, నిత్యావసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహకారం అందించిచడం అభినందణీయమన్నారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా సమన్వయ కర్త బెల్లంకొండ నాగ సాయిప్రసాద్, రోటరీ అధ్యక్షుడు పాయసం మహేష్ బాబు, ట్రెజరర్ స్వామినాథన్ బాలసుబ్రమణ్యం, కుటుంబ సభ్యులు సాయి రిషిత, సాయి ప్రణతి, వార్డ్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీ సయ్యద్ కరిముల్లా, వార్డు సభ్యులు అమృతపు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో వరిగడ్డి దగ్ధం

మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల గ్రామంలోని అగ్నిప్రమాదం సంభవించి రెండు ఎకరాల వరిగడ్డి దగ్ధమైన ఘటన శనివారం జరిగింది. ప్రమాదవశాత్తూ గ్రామానికి చెందిన దాసరి రాజశేఖర్‌కు చెందిన వరిగడ్డి వామికి నిప్పు అంటుకుని మంటలు వ్యాపించాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.20వేల వరకు ఆస్తినష్టం ఉంటుందని స్థానికులు తెలిపారు.